సూర్య
నేటి దినపత్రిక
18వ
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శుక్రవారం,17 జనవరి 2025


# మూడు తరాల వంశీయులు స్వామివారికి పట్టు వస్త్రాలంకరణ



**రౌతులపూడి,మేజర్ న్యూస్ :** సృష్టిలో దైవదర్శనమే మానవ,పశుపక్షాదుల మనుగుటకు జ్యోతి మార్గమేనని ఆంధ్ర శబరిమాల వ్యవస్థాపక ధర్మకర్త శ్రీ కుసుమంచి సత్య శ్రీనివాసరావు అన్నారు. ధర్మకర్త శ్రీకుసుమంచి శ్రీనివాసరావు తండ్రి సీతారాం ఆయన మనవడు సంపత్ కుమార్ కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు, మంచి ముత్యరామములు,వజ్రా వైడూర్యాములు,వేలది రకాల పల్ల పుష్పములు ఊరేగింపుగా ధర్మకర్త 18 మెట్ల మీదగా తీసుకువెళ్లి స్వామివారికి అలంకరింప చేశారు.ఆంధ్ర శబరిమల క్షేత్రానికి ఆరు వేలమంది పైగా భక్తులు తరలిరావడంతో స్వామివారి ఆలయ ప్రాగణము కన్నులు పండుగ ఊరూతులూగింది.పండగ రోజున సాక్షాత్తు అయ్యప్ప స్వామి జ్యోతి దర్శనం అందరికీ మహా ఆనందాన్ని స్వామివారు కల్పించారు.ఆలయాన్ని రంగురంగుల లైటింగ్ లుతో అలంకరించారు.కొండ కోనల మధ్య వెలసిన స్వామివారు ప్రకృతి అందాలు భక్తులను కనువిందు చేశాయి. ముందు ఎన్నడు లేని విధంగా దేశంలో రాష్ట్రంలో అనేక ప్రాంతాల నుండి ఆంధ్ర శబరిమాల అయ్యప్ప స్వామి దర్శనానికి తరలివచ్చారు.దర్శనానికి వచ్చిన వేలాది మంది భక్తులకు పులిహార,పకోడీ, కారంపూస, టిఫిన్, భోజనం, ప్రసాదం వంటి పంచామృత అన్నదాన ఆహార సదుపాయాన్ని ధర్మకర్త శ్రీనివాస్ రావు కల్పించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశారు.

## అన్నవరం సత్యదేవుడు గుడిలో

# ప్రక్షాళన జరిగేనా..?

- కోరిన వరాలు ప్రసాదించే సత్యదేవుని సన్నిధిలో అసలు ఏమి జరుగుతోంది
- ఈఓ సంతకం ట్యాంపరింగ్ చేసిన వాళ్ళపై చర్యలు శూన్యం?
- గతంలో అక్రమంగా ప్రమోషన్ పొందటం కోసం ట్యాపరింగ్ చేసినట్టు నిర్ధారణ!
- ఈఓ సంతకాన్ని ట్యాంపరింగ్ చేసినా క్రిమినల్ కేసులు నమోదు చేయకుండా అక్రమార్కులకు పదోన్నతులు చేసిన అధికారులు!
- ట్యాంపరింగ్ ఫైల్ విషయం బయటకు రాకుండా అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న సెక్షన్ అధికారులు!
- ఈఓ సంతకం ఫోర్జరీ విషయం గతంలోనే వెలుగులోకి తెచ్చినా.. చర్యలు తీసుకునేందుకు మీనమేషాలు లెక్కిస్తున్న అధికారులు
- ఏళ్ల తరబడి తిష్ట వేస్తున్న ఉద్యోగులు
- గతంలో తూతూ మంత్రంగా అంతర్గత బదిలీలు..
- పారిశుధ్య నిర్వహణ అంతంత మాత్రం
- అన్ని విభాగాల్లో అవినీతి రాజ్యం
- భక్తులను నిలువ దోపిడీ చేస్తున్న వ్రత పురోహితులు
- వ్రత టికెట్ ఆదాయంలో 40% కమిషన్ చట్టబద్ధమేనా !
- ట్రాన్స్పోర్ట్ విభాగంలో నిర్లక్ష్యం
- నూతన ఈవో సుబ్బారావు వ్రత పురోహితుల అవినీతిపై దృష్టి సారించాల్సిందే






**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

రత్నగిరి కొండపై కొలువైన అన్నవరం సత్యదేవుని సన్నిధిలో అవినీతి కంపు కొడుతోంది. ఆధ్యాత్మికత వెల్లి విరయాల్సిన రత్నగిరి కొండ అక్రమాల అనకొండలతో నిండిపోయింది. భగవంతుని సేవలో కన్నా అనధికార వీఐపీల సేవలకే ఇటు యంత్రాంగం అటు బ్రాహ్మణ వ్రత పురోహితుల పెద్దలు అధిక ప్రాధాన్యమిస్తూ అందినకాడికి దండుకుంటున్నారన్న ఆరోపణలు ఇటీవల ఎక్కువయ్యాయి. అన్ని విభాగాలలో ఫైళ్లు కదలాలంటే పచ్చ నోట్ల కట్టలు కనిపిస్తే ఆకు పచ్చ సంతకాలు పెట్టే పరిస్థితి నెలకొందన్న ఆరోపణలు ఇటీవల లేకపోలేదు. కాసుల కోసం కాంట్రాక్టర్లతో కుమ్మక్కై సత్య దేవుని సొమ్ములను అప్పనంగా ఆరగిస్తూ అవినీతి మరకలతో పవిత్ర క్షేత్రం అపవిత్రమవు తోందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయంలో పారిశుధ్యమా నీవెక్కడ అన్న ప్రశ్న భక్తులు ప్రశ్నిస్తున్న సమాధానం చెప్పే వారే కరువయ్యారు. వ్రత పురోహితుల దోపిడీ అంతా ఇంతా కాదు. కొందరు పురోహితుల ముసుగులో చేస్తున్న అపచారాలు అన్నీ ఇన్నీ కాదు. ఈవో సంతకాలనే ట్యాంపరింగ్ చేసే స్థాయిలో ఇక్కడ పురోహితులు చెలరేగుతున్నారంటే వీరికి వస్తున్న ఆదాయం అటువంటిది. నూతన ఈవోగా బాధ్యతలు చేపట్టి సుబ్బారావు ఆధ్వర్యంలోనైన వ్రత పురోహితుల అక్రమాలపై,ట్యాంపరింగ్పై ,దోపిడీపై సంస్కరణలు చేపడితే అన్నవరం సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తుల మనోభావాలను పరిరక్షించే పరిస్థితి నెలకొంది. కొందరు వ్రత పురోహితుల ముసుగులో భక్తుల మనోభావాలను అడ్డుపెట్టుకొని దానాల పేరుతో సాగిస్తున్న అవినీతి, 40 శాతం టిక్కెట్టుపై రాబడి అక్రమాలపై ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో అందించిన క్షేత్రస్థాయిలో పరిశీలనాత్మక కథనం...

## మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న మున్సిపల్ కమీషనర్ దంపతులు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ది చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని గురువారం పెద్దాపురం మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, వెంకట నారాయణ దంపతులు దర్శించుకున్నారు. వీరికి వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు, ఆసాదులు, సిబ్బంది ఎస్.వెంకట రమణ, తదితరులు ఉన్నారు.

## దూసరపాములో రంగవల్లుల పోటీలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని దూసరపాము గ్రామంలో మహిళలకు రంగ వల్లుల పోటీలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చీడి శివ ఆధ్వర్యంలో సాంప్రదాయ సంక్రాంతి పోటీలు నిర్వహించగా గ్రామానికి చెందిన 40 మందిమహిళలు రంగవల్లుల పోటీలలో పాల్గొన్నారు. ఆర్ ఎస్ ఐ చీడి చిన్నారి, విద్యా వైద్యం, అంగన్వాడి, పోలీస్ రంగాలకు చెందిన మహిళలు తో పాటు గ్రామానికి చెందిన మహిళలు పాల్గొన్నారు. వీటిలో సీనియర్స్, జూనియర్స్ విభాగాలలో పోటీలునిర్వహించిగా సీనియర్స్ కు చెంది ఎం హిమజ, ఎం కిన్నెర, సిహెచ్ రేష్మ చాందిని జూనియర్స్ కు చెంది లింగేటి కుమారి, నక్క సత్య, రావుల నందిని లకు మొదటి, ద్వితీయ తృతీయబహుమతులు అందించడం జరిగింది. మిగిలిన వారికి కన్సోలేషన్ బహుమతులు ఇచ్చారు.. కార్యక్రమలో గ్రామ పెద్దలు, ఉద్యోగులు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కుక్కుటేశ్వర స్వామి నిత్యాన్నదానానికి రూ. 50,000/- విరాళం



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** కాకినాడ వాస్తవ్యులు దేవదాయ శాఖ విశ్రాంత ఆర్.జె.సి ముమ్మిడి రామకృష్ణ, లక్ష్మీ శారదాంబ దంపతులు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం నిత్యన్నదానం ట్రస్ట్‌కు యాభై వేల రూపాయలు రూ 50,000/-లు శాశ్వత అన్నదాన పథకమునకు విరాళం ఇచ్చియున్నారని ఆలయ కార్య నిర్వహణ అధికారి, సహాయ కమిషనర్ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 15 తేదీన రోజున కీ.శే. దేవిశెట్టి బ్రహ్మరాజు నక్షత్రమ్మ వారి పేరు మీద అన్నదానం జరిపించవలసిందిగా కోరియున్నారని తెలిపారు. వారికి అన్నదాన పథకం బాండ్ అందజేసి శ్రీ స్వామివారి చిత్రపటం మరియు ప్రసాదాలను అందజేశారు.

## 19న రేషన్ డీలర్ల నియామక పరీక్ష

### - ఆర్డీఓ కె.శ్రీరమణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం డివిజన్ పరిధిలో గల 11 మండలాలలో ఖాళీగా ఉన్న 50 చౌక ధరల దుకాణమునకు శాశ్వత ప్రాతిపదికన డీలర్లను నియమించుటకు జనవరి 1, 2025 నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని ఆర్డీఓ కె.శ్రీరమణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ సదరు నోటిఫికేషన్ ప్రకారం ఆఖరు తేది 8వ తేది నాటికి 180 మంది అభ్యర్ధులు ధరఖాస్తు చేసుకోవడంతో ధరఖాస్తులను పరిశీలించి, అర్హత గల అభ్యర్ధులను వ్రాత పరీక్షలకు గాను హాల్‌టికెట్స్ సంబంధిత తహశీల్దార్ ద్వారా ఈ నెల 12న జారీ చేయడం జరిగిందని, హాల్‌టికెట్‌పై ఫోటో అతికించనిచో పాస్‌పోర్ట్ సైజు ఫోటో అతికించి, అభ్యర్ధులు పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. వ్రాత పరీక్షలు పెద్దాపురంలోని స్థానిక ఎం.ఆర్.కాలేజ్ నందు ఈ నెల 19 (ఆదివారం)ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు జరుగునని, వ్రాత పరీక్ష మొత్తం 80 మార్కులకు ఉంటుందని, కావున అభ్యర్ధులు గమనించవలసినదిగా ఆమె తెలిపారు.

## పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ పథకం కింద యువతకు ప్రముఖ కంపెనీలు, పరిశ్రమల్లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్న ట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యం పెరుమళ్ళా రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రముఖ టాప్ - 500 కంపె నీలో కోటి మందికి నైపుణ్యాలు కల్పించడమే పథకం లక్ష్య మన్నారు. అభ్యర్థులు రెగ్యులర్ కోర్సుల్లో నమోదై ఉండకూడదని,ఆన్ లైన్ దూర విద్య కోర్సులను అభ్యసిచవచ్చుని వెల్లడించారు. ప్రస్తుతం ఫుల్ టైం ఉద్యోగం చేస్తున్న వారు అనర్హులనీ తెలియ చేశారు. కుటుంబ ఆదాయం సంవత్సరానికి రూ.8 లక్షల కంటే ఎక్కువ ఉండకూడదని, ప్రభుత్వ ఉద్యోగం కలిగి ఉండకూడదన్నారు. పదో తరగతి, పాలిటెక్నిక్, ఐ టి ఐ, బీ ఏ, బీయస్సీ, బీ-ఫార్మసీ, బీబీఏ వంటి డిగ్రీ చదివి ఉండి, అభ్యర్థుల వయస్సు 21 నుండి 24 వయసు ఉన్న వారు అర్హులు అని తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ 5,000 స్టైఫండ్ ఇస్తారు అని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు వెబ్ సైట్ లో 2025 జనవరి 21 లోపు దరఖాస్తు చేసుకోవాలనీ విజ్ఞప్తి చేశారు.

## శ్రీప్రకాష్‌లో నేషనల్ స్కూల్స్ చెస్ ఛాంపియన్‌షిప్ 2025

### - ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం శ్రీప్రకాష్ సినర్జి పాఠశాలలో ఈ నెల 17 నుండి 21 వరకు 13వ నేషనల్ స్కూల్స్ చెస్ ఛాంపియన్‌షిప్ 2025 సందర్భంగా గురువారం కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, రెవెన్యూ జిల్లా స్పోర్ట్ ఆథారిటి, పోలీస్ అధికారులతో కలసి ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్మోహన్ శ్రీప్రకాష్ సినర్జి పాఠశాలలో ఇండోర్ స్టేడియం, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్ధులకు కల్పించనున్న భోజనం, వసతి, మరుగుదొడ్లు, ప్రాక్టిస్ గదులు, తదితర అంశాలను పరిశీలించి, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 17 నుండి 21 వరకు 5 రోజుల పాటు నేషనల్ స్కూల్స్ చెస్ ఛాంపియన్‌షిప్ 2025 నిర్వహించడం జరుగుతుందని, దేశ వ్యాప్తంగా 28 రాష్ట్రాలకు చెందిన 1239 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొననున్నారని ఆయన తెలిపారు. చెస్ ఆర్బిటర్స్, వలంటీర్స్, 200 మంది క్రీడాకారుల యొక్క తల్లితండ్రులు, సహాయకులు సుమారు 800 మంది ఉంటారని, విద్యార్ధులకు ఎటువంటి ఇబ్బందులు పడకుండా తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలినలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, ఆర్డీఓ కె.శ్రీరమణి, జిల్లా క్రీడా ప్రాధికార సంస్ధ అధికారి శ్రీనివాస్ కుమార్, చెస్ ఛాంపియన్‌షిప్ ఛైర్మన్ మరియు శ్రీప్రకాష్ సినర్జి డైరెక్టర్ విజయ్ ప్రకాష్, చెన్నై చీఫ్ ఆర్బిటర్ పాల్ ఆరోగ్య రాజ్, పెద్దాపురం చెస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.వి.వి.శర్మ, కార్యదర్శి సురేష్, పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ, తదితరులున్నారు.

## మన గ్యాస్ మనకే దక్కాలని ఫిబ్రవరి 1న కాకినాడలో సదస్సు

### - అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రన్ని ఆదుకోవాలంటే గ్యాస్ వాటా కోసము అందరం ఉద్యమించాలి

### - సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సముద్ర తీరంలో ఏర్పడిన చమురు గ్యాస్ నిక్షేపలు మన గ్యాస్ మన రాష్ట్రానకే దక్కాలని, అప్పుల్లో వున్న రాష్ట్రం అభివృద్ధి సాధించడానికి గ్యాస్ వాటా కోసం అన్ని రాజకీయ పార్టీలు, వివిధ ప్రజాసంఘాలు ఏకమై సాధించాలని, దీని కోసము పిబ్రవరి 1న కాకినాడలో సదస్సు ఏర్పాటు చేస్తున్నామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపు నిచ్చారు. గురువారము ఉదయం స్థానిక పి.ఆర్. భవన్‌లో సిపిఐ పాత్రికేయుల సమావేశము సమావేశము ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడుతూ కాకినాడ కు 30 కిలోమీటర్ల దూరాన సముద్ర గర్భంనుండి 2024, జనవరి 7న ముడి చమురు ఉత్పత్తి ప్రారంభమయింది. క్రిష్ణా గోదావరి బేసిన్ లో గ్యాస్ తోపాటుగా చమురు ఉత్పత్తి విలువ కొన్ని లక్షల కోట్లకు మించి ఉంటుందని, ఆంధ్ర తీరంలోవున్న చమురు నిక్షేపాలు దేశ ఆర్ధిక వ్యవస్థ స్వరూపాన్నే మార్చబోతున్నాయని మధు అన్నారు. మన తీర ప్రాంతంలో చమురు ఉత్పత్తి ఆంధ్ర ప్రజల ఆర్ధికాభివృద్ధి కి చాలా కీలకమైనదన్న విషయం అందరకు తెలిసిందేనని అన్నారు. ప్రపంచంలో ఏప్రాంతంలో నైనా స్ధానికంగా లభ్యమయ్యే సహజవనరులను ఉపయోగించుకునే హక్కు ఆ ప్రాంతానికే వుంటుందనేది సహజ న్యాయ సూత్రం. సహజవనరులు ఏ రాష్ట్రంలో వుంటే ఆ రాష్ట్రానికి ఉత్పత్తిలో 50 శాతం కేటాయించాలని 12వ ఫైనాన్స్ కమిషన్ కూడా చెప్పిందని మధు అన్నారు. మన అవసరాలు తీర్చకుండానే 1500 కి.మీ. దూరానవున్న గుజరాత్, మహారాష్ట్రకు మన తీరం నుండి గ్యాస్‌ను అక్రమంగా తరలిస్తూ ఆంధ్ర ప్రజలకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఆంధ్ర ప్రాంతానికి న్యాయమైన గ్యాస్ కేటాయింపుల కోసం , న్యాయమైన ధర కోసం, న్యాయమైన 50 శాతం లాభం వాటా కోసం వామపక్షాలు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామిక వాదులు, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా తీవ్రంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి ఏకగ్రీవ తీర్మానాలు చేశాయి. అయినా గ్యాస్ కేటాయింపులు, ఆదాయంలో సగం పొందలేకపోయాం అన్నారు. 1న జరగ తలపెట్టిన సదస్సును ఉపాధ్యాయలు, విద్యార్థులు, కార్మికులు, రైతులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని మధు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, సీపీఐ జిల్లా నాయకులు శాఖ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## హాకీ టోర్నమెంట్ నిర్వహణకు కాకినాడ ప్రాతినిధ్యం శుభ పరిణామం

### - జిల్లా కలెక్టర్ షణ్మోహన్




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ నిర్వహణకు కాకినాడ ప్రాతినిధ్యం వహించడం గొప్ప శుభ పరిణామం అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ కాకినాడ జిల్లాలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ చేసిన ప్రతిపాదన మేరకు సెంట్రల్ సివిల్ సర్వీసెస్ బోర్డ్ కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆస్ట్రో టర్ఫ్‌హాకీఫీల్డ్ నందు నిర్వహించేందుకు అంగీకరించడంతో కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్, ట్రస్ట్ ఫౌండర్, ఆదాయ పన్ను అధికారి రవిచంద్ర..జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అభివృద్ధి అధికారి బి.శ్రీనివాస్ కుమార్‌తో కలిసి గురువారం కాకినాడ కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ కాకినాడలో నిర్వహించేందుకు చేసిన కృషికి గాను ఆయన ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ హాకీ టోర్నమెంట్ కాకినాడ వేదికగా జరగడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ టోర్నమెంట్ రానున్న ఫిబ్రవరి నెల 15 నుంచి 28 వరకు కాకినాడ క్రీడా ప్రాధికార సంస్థ మైదానం ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్ లో జరుగుతుందన్నారు. కోకనడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్, జిల్లా హాకీ అసోసియేషన్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో సక్రమంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఇటువంటి మెగా టోర్నమెంట్ కాకినాడ జిల్లా ప్రాతినిధ్యం వహించడం ద్వారా జిల్లాలోని క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో కాకినాడలో అంతర్జాతీయ టోర్నమెంట్లు నిర్వహించేందుకు అన్ని విధాల కృషి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
శుక్రవారం, 17 జనవరి 2025


# అన్నదాన భవన నిర్మాణానికి లక్ష విరాళం



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి గురువారం పెనుమంట్ర మండలం ఆలమూరుకు చెందిన పడాల సత్యనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళాన్ని అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

# అంత్యక్రియల సహాయార్థం జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం




ఎటపాక, మేజర్‌న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పాలమడుగు గ్రామంలో తాటి సుజాత మరియు బూరుగువాయి తండ గ్రామంలో జాటోత్ ద్వాలి అనారోగ్య కారణాలతో మరణించారు. వారిది చాలా నిరుపేద కుటుంబం.ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ జమాల్ ఖాన్ మానవతా దృక్పథంతో మరణించిన ఒక్కొక్క కుటుంబానికి 3000 రూపాయలు చొప్పున మొత్తం 6000 వేల రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గురువారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కణితి మధు, ఉండేటి వేంకన్న, బొప్పని బాబు, జె.ఎస్.పి మొల సతీష్, పుయకర సింగయ్య, పరిషిక వీరాస్వామి, ఎర్రయ్య, సూర్యం, చందు, బోడ లింగయ్య, జెకె సిటీ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వ్యవస్థ బలోపేతానికి మంత్రి పవన్ కళ్యాణ్ కృషి



కాకినాడ, మేజర్ న్యూస్ : దేశ ప్రజాస్వామిక మనుగడ పంచాయతీరాజ్ వ్యవస్థ పనితీరుపైనే ఆధారపడి ఉందనే భావంతో గ్రామీణ వ్యవస్థ బలోపేతానికి ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ విశేష కృషి చేస్తున్నారని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తన పంచాయతీ రాజ్ శాఖకు లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని అందుకునేలా సమగ్ర విధానాలు అమలు చేస్తున్నారని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే తన శాఖను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అనేందుకు నిదర్శనం రికార్డ్ స్థాయిలో జరిగిన పనులని అన్నారు. ఆయన పంచాయతీరాజ్ శాఖను చేపట్టే నాటికి ఆ శాఖలో నిధులు ఏమీ లేవన్నారు. ఈ ఆరు నెలల కాలంలో తన శాఖకు నిధులు తెచ్చి ప్రతి పైసా నాణ్యతతో పనులు జరిగే విధంగా చర్యలు తీసుకున్నారని అన్నారు. గ్రామాలలో గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో 1800 కిలోమీటర్లు సిసి రోడ్లు వేస్తే మంత్రి పవన్ కళ్యాణ్ ఈ ఆరు నెలల్లో 3750 కిలోమీటర్లు రోడ్లు వేయించారని అన్నారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో 268 గోకులాలు నిర్మిస్తే ఈ ఆరు నెలల కాలంలో 22,500 నిర్మించారని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి గత ప్రభుత్వం రూ.91 కోట్లు ఖర్చు చేస్తే ఈ ఆరు నెలల్లో 750 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని అడబాల తెలిపారు.

# 'క్లాప్' అధ్యక్షునిగా గాంధారపు

**- అభినందించిన 'బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ డా.జి.ఆర్.ఇమ్మానుయేల్ రాజ్'**




పెద్దాపురం రూరల్,మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో క్లాప్స్ సహవాస కూడిక వ్యవస్థాపక అధ్యక్షులు రెవ.డా.పురుషోత్తమదాస్ లంక కల్వరి మిరాకిల్ చర్చ్ నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా వర్తమానికులు బైబిల్ మిషన్ జాయింట్ సెక్రటరీ, జిల్లా ఫెలోషిప్ అడ్వైజర్, క్లాప్ గౌరవాధ్యక్షులు రెవ.డా.జి.ఆర్.ఇమ్మానుయేల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ దైవ సేవకుడు జాగ్రత్తగా చూసుకుని సేవ చేయబడును అను అంశంపై సందేశం ఇవ్వడం జరిగింది. అలాగే అపాయకరమైన దినములలో ఉన్నామని సేవకుడు జాగ్రత్తగా ఉండాలని, అద్భుతమైన సందేశం ఇచ్చారు. అనంతరం దీనిలో భాగంగా డా.జి.ఆర్.ఇమ్మానుయేల్ రాజ్‌ను క్లాప్స్ కమిటి వారు ఘనంగా సన్మానించారు. తదుపరి 2025 నూతన క్లాప్స్ కమిటిని రెవ.డా.జి.ఆర్.ఇమ్మానుయేల్ రాజ్ ప్రకటించి, వారిని పూలమాలలతో సత్కరించడం జరిగింది. 2025 నూతన క్లాప్స్ క్యాలెండర్‌ను కూడా ప్రార్థన చేసి ఆవిష్కరించి, అందరికి పంపిణి చేశారు. నూతన కమిటి అధ్యక్షునిగా రెవ.జి.సత్యానందం, ఉపాధ్యక్షునిగా రెవ.ఎల్.జ్ఞానానందం, సెక్రటరీగా రెవ.కె.జేమ్స్ శ్రీనివాస్, ట్రెజరర్‌గా బ్రదర్ ఎం.సుకుమార్ సహాయం, ఎగ్జిక్యూటివ్ పాస్టర్‌గా జి.విక్టర్ ప్రేమ్ సాగర్, పాస్టర్ టి.నవీన్ రాజ్, పాస్టర్ ఎన్.శామ్యూల్, సలహాదారులుగా రెవ.డా.డి.పి.డి.కె.జార్జ్ మేషన్, రెవ.డా.ఎన్. భాస్కరరావు, రెవ.సిహెచ్.జ్యోతిబాబు, రెవ.జి.రాజారావు, రెవ.డా.ఇ.విలియమ్ ప్రసాద్, న్యాయ సలహాదారుగా బ్రదర్.తలారి విజయ్‌కుమార్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటిని పలువురు అభినందించినవారిలో ఉన్నారు.

# ఆర్టీసీ భద్రతా మాసోత్సవాలు ప్రారంభం



కాకినాడ, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీ సంస్థలో జరుగుతున్న రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమం గురువారం కాకినాడ డిపోలో జరిగింది. కాకినాడ డిపో మేనేజర్ ఎంయువి మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం. హరినాథ్‌రెడ్డి హాజరయ్యారు. డిపో మేనేజర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు డ్రైవర్లు బస్సులు నడుపుతున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదములను అరికట్టకు కావలసిన నైపుణ్యములను వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ డిపో అసిస్టెంట్ మేనేజర్ టి బాలకృష్ణ, పీఆర్వో సిహెచ్ వెంకటరాజు అధిక సంఖ్యలో సిబ్బంది పాల్గొన్నారు. నెలరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా జరుగు కార్యక్రమం షెడ్యూల్ను కాకినాడ జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు విడుదల చేశారు. జనవరి 16న ప్రారంభ వేడుక, జనవరి 17-21 బస్సులు కండిషన్ మెరుగుపరుచుట, జనవరి 22 -23 ప్రమాద రహిత డ్రైవర్లకు సేఫ్టీ అలవెన్స్ ఇచ్చుట, జనవరి-24 డ్రైవర్స్ డేగా జరుపుకొనుట, జనవరి 25-28 రోడ్డు భద్రతపై డ్రైవర్లకు శిక్షణ ఇచ్చుట, జనవరి -29 నుండి ఫిబ్రవరి -4 వరకు డ్రైవర్లకు వైద్య పరీక్షలు, ఫిబ్రవరి 5-6 ప్రమాదములు చేసిన డ్రైవర్లకు కుటుంబంతోపాటు కౌన్సిలింగ్, ఫిబ్రవరి 7-10 రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కలిగించుట, ఫిబ్రవరి 11 -12 బ్లడ్ డొనేషన్ క్యాంప్, ఫిబ్రవరి 13 -14 రోడ్ సేఫ్టీపై ఆడిట్, ఫిబ్రవరి -15 ముగింపు వేడుక, ఉత్తమ డ్రైవర్లకు బహుమతి ప్రధాన ఉత్సవాలు నిర్వహించనున్నారు.

# జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు

**- జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు**

**- హెల్మెట్ ధారణ పై అవగాహనా కల్పించడం కోసం ప్రత్యేక ప్రచారం చేపట్టాలి**

**- జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు**



రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : రహదారులపై ప్రయాణం చేసే క్రమంలో భద్రతకు ప్రాధాన్యతా ఇవ్వాలని, ఆమేరకు రవాణా వ్యవస్థలో ఉన్న అందరికి అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. గురువారం ఉదయం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో "జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలు - 2025" గోడప్రతులని జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ తదితరులతో కలిసి జెసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు మాట్లాడుతూ, రహదారులపై ప్రయాణం చేసే ప్రతీఒక్కరికీ రహదారుల భద్రత పై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించడం ద్వారా చైతన్యం తీసుకుని రావాలని సూచించారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు నేపథ్యంలో తూర్పు గోదావరి జిల్లాలో జనవరి 16 వ తేదీ నుంచి ఫిబ్రవరి 15 వరకు భద్రత పై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగు తోందన్నారు. ముఖ్యంగా వాహనాలు నడిపే వారికి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఆటో డ్రైవర్లు కు ట్రాఫిక్ నియమావళి , జాతీయ రహదారులు పై వాహనాలు నడిపే క్రమంలో తీసుకోవలసిన జాగ్రత్తలు పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. హెల్మెట్ ధారణ పై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలను చేపట్టాలన్నారు. యువతకు, ఆటో డ్రైవర్లు కు, మహిళలకి జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక రహదారుల భద్రత పై కార్యక్రమాలను విస్తృత స్థాయిలో చైతన్యం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా రవాణ అధికారి ఆర్. సురేష్ వివరాలు తెలియ చేస్తూ, చోదకులకు, యువతకు, ఆటో డ్రైవర్లుకు ట్రాఫిక్ నియమావళి పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 18 మండలాల్లో, 3 నగర పాలక / పురపాలక సంఘాల సంస్థ పరిధిలో ప్రజా ప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యంతో నెల రోజుల పాటు జాతీయ రహదారులు భద్రత మాసోత్సవాలను జనవరి 16 నుంచి ఫిబ్రవరి 15 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగా రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. చోధకులకి అవగాహన కల్పించడం, ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు, భారీ వాహనాలను నడిపే వారికీ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి ఆర్.సురేష్, మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్లు సీహెచ్..సంపత కుమార్, జిడి రామనారాయణ, ఎం.రవి కుమార్ , అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు శ్రీమతి చహిత్య సుమ, సాయి , కానిస్టేబుల్స్ & హోమ్ గార్డులు పాల్గొన్నారు.

# అన్నవరం సత్యదేవుడు గుడిలో ప్రక్షాళన జరిగేనా..?

ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో : ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో గత ఈఓ, ప్రస్తుత దేవదాయ శాఖ అడిషనల్ కమీషనర్ రామచంద్ర మోహన్ సంతకం ట్యాంపరింగ్ చేసిన వాళ్లపై చర్యలు తీసుకోనివైనం.దేవస్థానంలో వ్రత విభాగంలో వ్రత పురోహితులకు సీనియారిటీ ప్రకారం ప్రమోషన్ లు జరుపుతారు. మూడవ తరగతి నుండి రెండవ తరగతి ప్రమోషన్ పొందటం కోసం కొంతమంది పురోహితులు గతంలో ఒక జాబితా తయారుచేసి దానిమీద అప్పటి ఈఓ, ప్రస్తుత దేవదాయశాఖ అడిషనల్ కమీషనర్‌రామచంద్రమోహన్ సంతకం ట్యాంపరింగ్ చేయడం జరిగింది. ఆజాబితాపై వ్రత విభాగ అధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేసి ఈఓ సంతకం ట్యాంపరింగ్ చేసి అక్రమంగా పదోన్నతులు పొందుటకు చూసినట్టు ధృవీకరించుకుని వారి విజ్ఞప్తిని తిరస్కరించారు. పురోహితులు ఈజాబితాపై పదోన్నతులు చేసేలా ఆదేశాలివ్వాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి రిట్ పిటిషన్ నెంబర్ : 14043/ 2020 దాఖలు చేయడం జరిగింది. ఈ కేసులో దేవస్థానం తరపున కౌంటర్ దాఖలు చేయడం జరిగింది. ఈ కౌంటర్ లో పిటిషన్‌దారులు దేవస్థానానికి సమర్పించిన జాబితాలో అప్పటి ఈఓ ప్రస్తుత దేవదాయశాఖ అడిషనల్ కమిషనర్ రామచంద్ర మోహన్ సంతకం వేరే ఆఫీసు ఫైల్‌లో సంతకం ఈ జాబితాపై ట్యాంపరింగ్ చేసి అక్రమంగా పదోన్నతులు పొందాలని చూశారని, దీనిపై విచారణాధికారిని నియమించి విచారణ చేస్తున్నామని, విచారణ అధికారి నివేదిక ప్రకారం క్రమశిక్షణాచర్యలు తీసుకుంటామని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానానికి తెలిపారు.అసలు విచారణాధికారి ఇచ్చిన నివేదిక ఏమైంది. దేవస్థానంవ్రత విభాగంలో ఈ కేసుకు సంబంధించిన ఫైల్ మటుమాయం చేసినట్టు సమాచారం. ప్రభుత్వ అధికారి అయిన ఈఓ సంతకం ట్యాంపరింగ్ చేసినా చర్యలు తీసుకో కుండా కోర్టు పరిధిలో కేసు పెండింగ్‌లో ఉండగా అక్రమార్కులకు పదోన్నతులు కూడా చేశారంటే దేవస్థానం వ్రత విభాగ అధికారులు ఎంతమేరకు కుమ్మక్కయ్యారో అర్థమవుతోంది. గతంలో హుండీలో చేతివాటం ప్రదర్శించిన పురోహితుణ్ణి ఆగమేఘాల మీద ఉద్యోగం నుండి తొలగించిన అధికారులు, ఈఓ సంతకం ట్యాంపరింగ్ చేసినవారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవడంలో ఎందుకంత ఉదాసీనత ప్రదర్శిస్తున్నారో సత్యదేవునికే ఎరుక. ఈఓ సంతకాన్ని ట్యాంపరింగ్ చేసిన ఫైల్ విషయం సెక్షన్ అధికారులు ప్రస్తుత ఈఓ సుబ్బారావు దృష్టికి తెలపకపోవడం గమనార్హం... అసలు పదోన్నతులు జరిపేటప్పుడు కమీషనర్ ఆదేశాలు, నియమ నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నది ప్రశ్నార్థకం..అంగవైకల్యం ఉన్నవారికి పదోన్నతులు చేయ కూడదు అని కమీషనర్ సస్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ పదోన్నతులు చేస్తుండడం గమనార్హం. పారదర్శకతతో పరిపాలన చేస్తున్న ఈఓ సుబ్బారావు ఈ అంశంలో ఫైల్ పరిశీలించి ప్రస్తుత అడిషనల్ కమీషనర్ సంతకం ఫోర్జరీపై కోర్టుకు తెలిపిన ప్రకారం తప్పు చేసిన పురోహితులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటారా లేకఉదాసీనంగావ్యవహరిస్తారా అనేది వేచి చూడాలి.

# ఆ మూడు భారీ జాతీయ జెండాలు కొత్తవి ఏర్పాటు చేయాలి

**- పౌరసంక్షేమ సంఘం**



కాకినాడ, మేజర్‌న్యూస్ : రిపబ్లిక్ డే సందర్భంగా వినాయక సాగర్ ప్రాంగణం కలెక్టరేట్ ముఖద్వారం టౌన్ రైల్వే స్టేషన్ జంక్షన్ వద్ద వున్న భారీ జాతీయ జెండాలు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని పౌర సంక్షేమ సంఘం ప్రభుత్వ యంత్రాంగాన్ని కోరింది. జగన్నాధపురం వినాయక సాగర్ పార్కులో జాతీయ జెండా చిరిగిపోయి రంగులు పూర్తిగా వాడిపోయి తాడు జారిపోయి కళావిహీనంగా గత 6నెలల నుండి ఇదే దుస్థితిలో వుందన్నారు. కలెక్టరేట్ టౌన్ రైల్వే స్టేషన్ వద్ద జాతీయ పతాకాల్లో కాషాయ రంగు వెలిసిపోయి ఉన్నాయన్నారు. 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాటవాటిని పూర్తిగా తొలగించి కొత్త పతాకాలు ఏర్పాటు చేయాలని కోరారు. జాతీయ జెండాల నిర్వహణను అక్కడి సచివాలయం బాధ్యులకు అప్పగించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం జనవరి26 గణతంత్ర దినోత్సవం అనంతరం వాటి గురించి పట్టించుకోకపోవడం వలన చిరిగి పోవడం తాళ్ళు తెగిపోవడం కాషాయం తెలుపు ఆకుపచ్చ అశోకచక్రం నీలం రంగులు వెలిసిపోతున్న దుస్థితి ఏర్పడుతున్నదన్నారు. వీటి నిర్వహణ పట్ల నగర పాలక సంస్థ కలెక్టరేట్ రైల్వే శాఖ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# పురుషోత్త పట్నంలో ఘనంగా రాపత్తు ఉత్సవం



ఎటపాక,మేజర్‌న్యూస్ : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి వైకుంఠ అధ్యయనోత్సవాలలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారి రాపత్తు సేవ కార్యక్రమం పురుషోత్తపట్నం గ్రామస్తులు అందరూ కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామివారు మధ్యాహ్నం అక్కడ నుంచి బయలుదేరి పురుషోత్తపట్నం దగ్గరకు రాగానే గ్రామస్తులందరూ ఎదురు వెళ్లి స్వామివారికి ఘనంగా స్వాగతం పలికి ప్రతి ఇంటి ముందు అలంకరించినటువంటి రంగవల్లుల మధ్య జైశ్రీరామ్ అనే నినాదంతో స్వామివారిని మండపం వద్దకు తీసుకెళ్లడం జరిగింది. అంతేకాకుండా స్వామివారి పూజా కార్యక్రమాలు అనంతరం ఈ సందర్భంగా పిల్లలతో భరతనాట్యం, కూచిపూడి వంటి సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శింపజేసి వారికి ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను గ్రామంలో ఉన్న పెద్దల చేత అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పురుషోత్తపట్నంలోని గ్రామస్తులందరూ పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

# వేండ్ర వారి వీధిలో ముగ్గుల పోటీలు



**- విజేతలకు కోకో కోలా వారిచే బహుమతి ప్రధానం**

పెరవలి, మేజర్ న్యూస్ : సంక్రాంతి సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం ముక్కామల గ్రామంలోని వేండ్ర వారి వీధిలో శ్రీ రామకృష్ణ యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకు కోకో కోల పెరవలి ఆధ్వర్యంలో బహుమతులు అందజేయడం జరిగింది. పెరవలి కోకో కోలా డీలర్ అక్కిన రాధ విజేతలకు కోకోకోలా కంపెనీ తరపున బహుమతులు అందజేశారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతిబ కనబరచిన మిగిలిన వారికి పెరవలి వశిష్ట వినియోగదారుల సంఘం వారి ఆధ్వర్యంలో సంఘం కన్వీనర్ సలాది ఉదయభాస్కర రావు మరియు శ్రీ రామకృష్ణ యువజన సంఘం వారు కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలతో పాటు శ్రీ రామకృష్ణ యువజన సంఘం కమిటీ పెద్దలు వేండ్ర దుర్గాప్రసాద్, వెండ్ర సత్తయ్య, బొక్క ఏసు, జుత్తిగ రామకృష్ణ, కుక్కల పండు, వెండ్ర సత్తిరాజు, వీరవల్లి శ్రీను, వెండ్ర నమో సత్యనారాయణ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మవార్ల జాతర మహోత్సవం





ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : మండలంలోని ఆత్రేయపురం ఉచ్చిలి గ్రామంలో వేంచేసి ఉన్న గ్రామ దేవత లు కనకమహాలక్ష్మి అమ్మవారు, మారెమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు ఘనంగా జరిగాయి. వివిధ కళాకారులతో గరగ నృత్యాలు, బ్యాండ్ మేళం తాళాలు, బుట్ట బొమ్మలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే ఉదయం పుట్టింటి నుండి గ్రామ ఆడపడుచులు చలివిడి, పానకాలు, చీర సారెలు, పసుపు కుంకాలతో అమ్మవారిని అత్తవారింటికి సాగనంపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని అత్తవారింటికి సాగనంపారు. అదేవిధంగా ఆత్రేయపురం కనక మహాలక్ష్మి అమ్మవారి జాతర మహోత్సవాలు కూడా అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

# లోల్లలో జోరుగా అశ్లీల నృత్యాలు

**- చోద్యం చూసిన పోలీసులు**



ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : ఆత్రేయపురం మండల పరిధిలోని లోల్ల గ్రామంలో మంగళవారం రాత్రి అశ్లీల నృత్యాలు జోరుగా సాగాయి. వాటిని అడ్డుకోవలసిన పోలీస్ యంత్రాంగం పట్టించుకోకుండా చోద్యం చూసిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లోల్ల గ్రామ దేవత లోల్లలమ్మ జాతర సందర్భంగా భారీగా గరాగనృత్యాలు, సాంస్కృతిక నృత్యాలు ఏర్పాటు చేశారు. వాటి ముసుగులో ఇతర ప్రాంతాల నుంచి మహిళలను తీసుకొచ్చి ట్రాక్టర్లపై ఉంచి అశ్లీల నృత్యాలు నిర్వహించారని విమర్శలు వెల్లువెతుతున్నాయి. దీంతో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి యువత లోల్ల గ్రామం చేరుకుని గ్రామంలో లోల్లలమ్మ జాతరలో అశ్లీల నృత్యాలు తిలకించారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ గస్తీ ఏర్పాటు చేశారు. అయితే పోలీస్ సిబ్బంది గుర్రుపెట్టి కపట నిద్ర నటించడంతో తెల్లవార్లు యువకులు బావలు సై..సై..మరదలుసై అంటూ అశ్లీల నృత్యాలు తిలకించారు.

## ఇందుకూరుపేటలో ఘనంగా సంక్రాంతి సంబరాలు



రంపచోడవరం, మేజర్ న్యూస్ : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఎస్టీ నియోజకవర్గం పరిధిలోని దేవీపట్నం మండలం ఇందుకూరుపేట గ్రామంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు సహకారంతో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. సంక్రాంతి సంబరాలు ప్రోగ్రాంకి పదివేల రూపాయలను నగదును నిర్వాహకులకు కంబాల శ్రీనివాసరావు అందజేసారు. ఈసందర్భంగా నిర్వహించిన పలు ఆటల పోటీలు, ముగ్గుల పోటీల్లో గెలిపొందిన విజేతలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బిజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. తెలుగు ప్రజలు ఎంతో సంప్రదాయ బద్ధంగా జరుపుకునే సంక్రాంతి పండుగ అందరితో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## మెట్రో కెమ్ అధినేత బాలాజీ స్వగృహంలో సంక్రాంతికి హాజరైన ప్రముఖులు



అమలాపురం,మేజర్‌న్యూస్ : సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మెట్రో కెమ్ అధినేత ఎన్.వి.రావు బాలాజీ స్వగృహం వద్ద జరిగిన భారీ బాణా సంచా కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. పండుగ సందర్భంగా జరిగిన పలు సంస్కృతిక కార్యక్రమాలకి పట్టణానికి చెందిన యువకులు, మహిళలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ సభ్యులు సానా సతీష్, పార్లమెంట్ సభ్యులు హరీష్ మాధుర్, చిక్కాల గణేష్, యాళ్ల దొరబాబు, అల్లాడ శరత్‌బాబు, యర్రంశెట్టి కాశి, మండేల బాబీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న తపోవనం స్వామీజీ



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దర్శనార్థం తపోవనం స్వామీజీ వారు విచ్చేశారు. ముందుగా దేవస్థానం ఈవో వీ సుబ్బారావు, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. కొండలరావు, నాగభట్ల రవి శర్మ తదితరులు ఉన్నారు.